# శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం-ఉపమాక క్షేత్రం

ఉపమాక గ్రామం, నక్కపల్లి మండలం,

విశాఖపట్టణం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

## ఆలయ దర్శనము, నిత్య పూజా కార్యక్రమ వివరములు మరియు సదుపాయములు

- ఉదయం 6గం.ల నుండి మ. 12గం. ల వరకు, సాయంత్రం 5 గం.ల నుండి 8 గం. ల వరకు ప్రతిరోజూ తిరువారాధన మరియు అష్టోత్తర శతనామార్చన జరుగును. ఉదయం 8 గం. లనుండి 9 గం. ల వరకు కొండపైన మూలవిరాట్‌కి పంచామృత అభిషేకం జరుపబడును. శ్రీ వైష్ణవ క్షేత్రములయందు ఆరాధనలు, అర్చనలు మాత్రమే ఉండును. నిత్యాభిషేకము కొన్ని క్షేత్రములయందు మాత్రమే కలదు.

- సంతాన ప్రాప్తి కోసం భక్తులు ఈ అభిషేక సమయములో సందర్శించుకొనిన వారి కోరిక నెరవేరును. విశేషమైన సమయములలో మాత్రం ఈ అభిషేకం వేకువజాముననే జరుపబడును. కావున భక్తులు దేవస్థాన కార్యాలయమును సంప్రదించి సమయ నిర్ధారణ చేసుకోవలెను.

- స్వామివారి కళ్యాణము కొరకు దేవస్థానమునకు రూ. 516/-లు చెల్లించవలెను. ధనుర్మాసం (డిసెంబరు - జనవరి), బ్రహ్మోత్సవాలు - 10 రోజులు, తీర్థ కళ్యాణోత్సవ సమయంలో (ఫిబ్రవరి - మార్చి), తిరునక్షత్రముల సమయంలో తప్ప, మిగతా అన్ని రోజుల్లో స్వామివారికి (భక్తులు కోరిన రోజున) కళ్యాణము జరిపించుకొనగల వీలున్నది.

  కళ్యాణ సమయం : ఉదయం 11 గం.ల నుండి మ. 2గం. లవరకు

### వారంలో జరుగు పూజా కార్యక్రమములు

- ఈ క్షేత్రంలో ప్రతి శుక్రవారం సాయంత్రం 6గం.ల నుండి 7గం. ల వరకు ఆండాళ్ళమ్మ (గోదాదేవి) వారికి సహస్రనామ కుంకుమార్చన జరుపబడును.

### సదుపాయములు

- ఇక్కడ అన్ని సదుపాయములతో 4 విశాలమైన గదులు కలవు. భక్తుల వసతి నామ మాత్రపు అద్దెతో ఇక్కడ కల్పింబడుతుంది.

- దేవస్థానంలో రూ. 150/- లకు రశీదు పొందిన వారికి ఉపనయనం చేసుకొనుటకు అనుమతి లభించును.

- దేవస్థానం నుండి రూ. 150/- లకు రశీదు పొందిన వారికి, వారు కోరిన రోజున పెండ్లి చేసుకొనుటకు అనుమతి లభించును.